సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..
ఖమ్మం రూరల్, కల్లూరు రూరల్, ఏన్కూర్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525

సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com




శనివారం 8, ఫిబ్రవరి 2025 8 పేజీలు

- వినోదాల్లో బడి పంతులు- అయోమయంలో విద్యార్థులు
- సరైన విద్య అందక గిరిజన విద్యార్థులు అవస్థలు
- ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలకు కొరవడిన పర్యవేక్షణ
- రిజిస్టర్ లో రెండు రోజులుగా సంతకాలు చేయని ఉపాధ్యాయుడు
- ఓవైపు ఉపాధ్యాయ వృత్తి మరో వైపు రాజకీయ నేత
- అధికారులు పలుసార్లు హెచ్చరించిన మారని పంతులు వ్యవహారం




# మా కొద్దు ఈ బడిపంతులు

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- ఉపాధ్యాయుడి నిర్లక్ష్యం కారణంగా ఆదివాసీ బిడ్డలు అక్షరాలకు దూరమవుతున్నారు. పాఠశాలకు హాజరుకాని విద్యార్థులను దారిలో పెట్టాల్సిన ఉపాధ్యాయుడే విధులకు ఎగనామం పెట్టి విందు వినోదాల్లో గడపటం పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి తాండలో ఉన్న ట్రైబుల్ వెల్ఫేర్ ఐటీడీప ప్రైమరీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడుగా ఇస్లావత్ వీరన్న విధులు నిర్వహిస్తున్నాడు. పాఠశాలలు ప్రారంభమయ్యే సమయానికి వచ్చి గంటసేపు పాఠశాలలో ఉండి బయటికి వెళ్లి తిరిగి పాఠశాల మూసివేసే సమయానికి వస్తున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.




2వ పేజీలో...

# పులి గుండాల్లో చిరుత పులి



- పాద ముద్రలను గుర్తించిన అటవీశాఖ అధికారులు
- అప్రమత్తమైన అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు
- జాగ్రత్తగా ఉండాలని స్థానికులకు హెచ్చరికలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి మండలంలో చిరుత సంచారం కలకలం రేపింది. పెనుబల్లి మండలం బ్రహ్మళ్లకుంట పులిగుండాల ప్రాజెక్ట్ అటవీ ప్రాంతంలో సమీపంలో చిరుత సంచరించినట్లు అటవీశాఖ అధికారులు ఆనవాళ్లు గుర్తించారు. బ్రహ్మలకుంట గ్రామ అటవీ ప్రాంత సమీపంలోని పత్తి, మామిడి తోటలో చిరుత పాద ముద్రలను సీతారాములు అని మామిడి తోట కాపలాదారుడు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సర్కిల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి చిరుత పంజా ముద్రలుగా నిర్ధారించి తల్లాడ సర్కిల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. ఉమా అటవి శాఖ సిబ్బందిని బ్రహ్మలకుంట, తాళ్లపంట గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. పొలాలకు కూలి పనులకు వెళ్లే వాళ్ళు గుంపులుగా వెళ్లాలని ఒంటరిగా సంచరించవద్దని హెచ్చరించారు. పులిగుండాలలో చిరుత సంచారం కలకలం రేపడంతో పెనుబల్లి తహసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ పులికొండ అటవీ ప్రాంతంలో సంచరించి చిరుత పాద ముద్రలను పరిశీలించారు. 2లో

# నలుగురు మిలీషియా సభ్యుల అరెస్ట్




చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని తాలిపేరు ప్రాజెక్ట్ వద్ద సిఐ రాజువర్మ నేతృత్వంలో చర్ల పోలీస్, సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీలలో నలుగురు మావోయిస్టు మిలీషియా సభ్యులను అరెస్ట్ చేసారు. అరెస్ట్ కాబడిన వారిలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పోలంపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కమిటీ ఏసిఎం గట్టుపల్లి ఊర అలియాస్ సోమన్న, సుక్మా జిల్లా చింతల్ నార్ పోలీస్ స్టేషన్ పరిధి మొరపాల్ గ్రామానికి చెందిన జేగురుగొండ ఏరియా కమిటి సభ్యుడు మడకం ఉంగ అలియాస్ దేవ, దంతెవాడ జిల్లా అలనర్ గ్రామానికి చెందిన జేగురుగొండ ఏరియా కమిటి సభ్యురాలు కణితి లక్కే అలియాస్ మంజు, సుక్మా జిల్లా గొండపల్లి గ్రామానికి చెందిన పామేడు ఏరియా కమిటి సభ్యురాలు సోడి చుక్కి ఉన్నారు. అరెస్టయిన వారి వద్ద నుండి 30 కరపత్రాలను స్వాదీన పరుచుకున్నట్లు సిఐ రాజువర్మ తెలిపారు. మావోయిస్టు పార్టీ సభ్యులు జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవనం గడపాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు నర్సిరెడ్డి, కేశవ్, సి ఆర్ పి ఎఫ్ అధికారులు పాల్గొన్నారు. 2లో



# వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ ) - ఆశ్రమ గురుకుల పాఠశాలలు మరియు వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. శుక్రవారం పాల్వంచ ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డైనింగ్ హాల్, తరగతి గదులు, పరిసరాలు, మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు.

2లో

# మా కొద్దు ఈ బడిపంతులు

మొదటి పేజీ తరువాయి




గతంలో కూడా ఈ ఉపాధ్యాయుడిపై పలు ఆరోపణలు ఉన్నాయి. గత సంవత్సరం కూడా పాఠశాలను మూసేసి అప్పటి రాజకీయ నాయకుల నివాసంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని అధికారుల ఆగ్రహానికి గురయ్యాడు. అలాగే గత శాసనసభ ఎన్నికల్లో మెచ్చా నాగేశ్వరరావు గెలుపొందగా కూటమి నాయకులు సంబరాలు నిర్వహించగా. ఆ సంబరాల్లో ఈ ఉపాధ్యాయుడు పాల్గొని కలర్లు చల్లుకొని నినాదాలు చేయడంతో తల్లిదండ్రుల ఆగ్రహానికి గురయ్యాడు. ఇదే విషయంపై ఐటీడీఏ అధికారులు పంతుల్ని మందలించి వదిలేశారు. అయినా కూడా అ పండితుడికి మార్పు రాకపోగా ఇప్పుడు బహిరంగంగానే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన పార్టీ నుంచి తన భార్యను నిలబెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గతంలో కూడా తన భార్యను సర్పంచ్ గా చేసి గ్రామపంచాయతీని ఏలుతూ పాఠశాలకు వెళ్ళడమే మానేయడంతో అధికారులు సైతం ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఇతనిని వాజేడు మండలానికి ట్రాన్స్ఫర్ చేశారు. అయినా కూడా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో మళ్లీ తన రాజకీయ ఎత్తుగడలతో అక్కడి నుంచి తిరిగి మళ్ళీ ఇదే మండలానికి ఉపాధ్యాయుడిగా బదిలీ చేయించుకున్నాడు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని తన భార్యను మళ్ళీ సర్పంచ్ చేయాలని ఉద్దేశంతో పాఠశాలలో పూర్తిగా విధులు మానేసి విందు వినోదాలతో పాటు రాజకీయ పార్టీ కార్యక్రమాలకు పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో కూడా బహిరంగంగానే పాల్గొనడంపై మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాల ఏజెన్సీ మారుమూల గిరిజన గ్రామంలో ఉండటంతో పరిస్థితి మరీ అధ్వానంగా కనిపిస్తుంది. అలాగే పాఠశాల రిజిస్టర్లో కూడా రెండు రోజులుగా ఎలాంటి సంతకాలు చేయకపోవడంతో అనుమానం మరింత బలపడుతుంది. అసలు పాఠశాలకు వస్తున్నాడా లేదా అనుమానం కూడా వ్యక్తం అవుతుంది. ఇంత జరుగుతున్నా ఐటీడీఏ అధికారులు మొద్దునిద్రను వీడక పోవడంతో ఆదివాసీ గిరిజన విద్యార్థుల పాలిట శాపంగా మారుతుంది. ఇప్పటికైనా అధికారులు ఈ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# చలో హైదరాబాదును జయప్రదం చేయండి

ఐ.ఎఫ్ టి యు రాష్ట్ర నేత డి ప్రసాద్



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఫిబ్రవరి 20న చలో హైదరాబాదును జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఊకే సురేష్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి రాక మునుపు కాంగ్రెస్ పార్టీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని,హమాలి, సింగరేణి, మోటార్, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన, ఓబి తదితర కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని సింగరేణి కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఇంకా అనేక వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని అన్నారు.అదేవిధంగా ప్రజలకు 6 గ్యారెంటీల వాగ్దానం చేసి 7వ వాగ్దానం ప్రజాస్వామ్యం పరిరక్షణ కాపాడుతానని అన్నారని కానీ నేడు ప్రజాస్వామ్యం పరిహాసం చేయబడుతుందని అన్నారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడడం పాలక పార్టీలకు అలవాటైందని అట్టి విషయాన్ని కార్మిక వర్గం అర్థం చేసుకొని ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. అధికారం కోసం అనేక తప్పుడు వాగ్దానాలు ఇచ్చి గెలిచిన తర్వాత వాటిని విస్మరించడం పాలక పార్టీలకు అలవాటైందని దీనిని కార్మిక వర్గం అర్థం చేసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్మిక సమస్యల పరిష్కారం కొరకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 20న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు బోడా మంచ, జి ప్రసాద్, బి మహేష్, భరోత్ బన్సీ , బి బాల, బి.బిచ్చు, బి. రవి, శ్రీరాములు ,చిన్న గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల ఎర్రయ్య, మూడు బిచ్చు, సురేష్, తార్యా, లింగ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనపై మండల స్థాయి సమావేశం

పాల్గొన్న అన్ని శాఖల అధికారులు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని పునస్కరించుకొని శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్ అధ్యక్షతన మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా పాల్గొని నులిపురుగుల నిర్మూలనపై మాట్లాడుతూ.... 1-14 సంవత్సరాల వయస్సు గల పిల్లలు నులిపురుగుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. పిల్లలలో నులిపురుగులు పెరగడం ద్వారా పిల్లలు తినే ఆహార పదార్థాలలో పోషక విలువలను నశిస్తాయన్నారు. అలాగే రక్తహీనత, పోషకాహార లోపం, మానసిక లోపం, శారీరక అభివృద్ధిని దెబ్బతీస్తాయన్నారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి, 2015లో భారత ప్రభుత్వం 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగులను తొలగించడానికి స్థిర-రోజుల అంగన్‌వాడీ మరియు పాఠశాల ఆధారిత జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రారంభించింది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10న నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగా పిల్లలందరికీ నులిపురుగుల మందులను వేయడం జరుగుతుందన్నారు. కావున అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# ఆర్‌బీ, ఎస్ఎస్‌సి బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ ఉచిత కోచింగ్

**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులకు ఆర్ బీ, ఎస్ ఎస్ సి బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు .ఈ శిక్షణ తరగతులు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమౌతాయని జిల్లా వెనుకబడిన అభివృద్ధిశాఖ అధికారిని ఇ. ఇందిర తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్నవారు ఫిబ్రవరి 9 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు . ఈ శిక్షణ నాలుగు నెలలు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు బుక్స్ ప్రతినెలా స్టైపండ్ ఇవ్వనున్నట్లు తెలుపారు . శిక్షణ తరగతులకు తల్లి దండ్రులు వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షలు లోపు ఉండాలని పేర్కొన్నారు.అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిసర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు స్టడీ సర్కిల్లో జరుగుతుందన్నారు . పూర్తి వివరాలకు 9573859598,9441931359, నంబర్లో లేదా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం నందు సంప్రదించాలని సూచించారు.

# పులి గుండాల్లో చిరుత పులి

మొదటి పేజీ తరువాయి



మామిడి తోటలోని చిన్న చిరుత పెద్ద చిరుత పాదముద్రలను చిరుత కూన, చిరుత పులుగా నిర్ధారించారు. దానితో అటవీ శాఖ అధికారులు, మండల అధికారులు పాదముద్రలను పరిశీలించి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్రహ్మాలకుంట పులిగుండాల దట్టమైన అడవి ప్రాంతంలో అనేక రకాల వన్యప్రాణులు ఉన్నాయని నాలుగు అంతకంటే ఎక్కువ సంచరిస్తున్నాయని తెలిపారు. కానీ దట్టమైన అడవి నుండి మునిపెన్నడు బయట సంచరించిన దాఖలాలు లేవని ఎఫ్ ఆర్ ఓ ఉమా తెలిపారు. ఎకో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్న సమయంలో జన సంచారంలోకి చిరుత సంచారం కలవరానికి గురిచేస్తుంది. ఏకో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధిలో భాగంగా వన పర్యాటకంలో పాఠశాల విద్యార్థులకు సోమవారం నుండి అనుమతులు నిరకరించారు. పాఠశాల విద్యార్థులకు వన పర్యాటకానికి పై అధికారులు నిర్ణయం తీసుకుంటారని ఎఫ్ఆర్ఓ ఉమా తెలిపారు. చిరుత పులి ఆనవాళ్లు తెలిసిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని వన్యప్రాణులను ఎటువంటి హాని తల కూడదని స్థానిక ప్రజలను హెచ్చరించారు.

# వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

మొదటి పేజీ తరువాయి



పరిశీలనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డార్మెటరీ డోర్లు , కిటికీలు, త్రాగునీటి సమస్యలు, ఎలక్ట్రికల్ సమస్యలు పరిష్కరించడానికి తగిన ప్రణాళికల అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. డార్మెటరీ హాల్లో దోమలు రాకుండా జాలి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడ పై కంచ ఏర్పాటు చేయాలని దానికి అవసరమైన నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, నాణ్యత లేనిపదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు.నాణ్యమైన విద్య, మెనూ సక్రమంగా అందించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం అందరి బాధ్యత అని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోదించగలుగుతారని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, పాఠశాల హెడ్మాస్టర్ బద్రు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయడు కాసాని ఐలయ్య

## భౌతికంగా దూరమైనా ఆయన పోరాట స్ఫూర్తితో ముందుకుసాగుతాం

### సిపిఎం పార్టీ కార్యాలయంలో సంస్మరణ సభ



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సిపిఎం పార్టీ దివంగత రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య సంస్మరణ సభ ను నిర్వహించారు.సభను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యాసా నరేష్ మాట్లాడుతూ కామ్రేడ్ ఐలయ్య ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసారని,భూమి లేని నిరుపేదలకు సాగు భూములు పంచిన ఉద్యమ నాయకుడని తెలిపారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐలయ్య సారథ్యంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని చొప్పకట్లల పోరాటం,కూలి రేట్లపై ,పోడు భూములు,రైతుల భూములకు పట్టాలు సాధించడంకోసం ఉద్యమాలను ఉదృతం చేసారని అన్నారు.కాసాని ఐలయ్య భౌతికంగా దూరమైనా,ఆయన అందించిన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ప్రతి గ్రామాన కాసాని సంస్మరణ సభలు నిర్వహిస్తామని,సుజాత నగర్ లో మార్చి 2 న జరిగే సంస్మరణ సభ కు వేలాది మంది కాసాని అబిమానులు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి,గడిదేసి కనక రత్నం,తాటి పద్మ,పద్దం సుగుణ,భానోత్ ఈశ్వర్,శాఖా కార్యదర్శులు భోద అభిమిత్ర,బొల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 8, ఫిబ్రవరి 2025

# డిపెండెంట్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి – కాపు కృష్ణ ,కుసన





**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ ) –** సింగరేణి సంస్థలో దాదాపు 3,000 మంది మారు పేర్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. వారి సమస్యను పరిష్కరించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ,కేంద్ర కమిటీ సభ్యులు కుసన వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడున్న గుర్తింపు సంగంగా టీబీజీకేఎస్ , జాతీయ సంఘాలు ఆర్ఎంసి దగ్గర మారుపేరుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సమస్య పై గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంలో భూపాలపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్న సందర్భంలో మారుపేర్ల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వటం జరిగిందని , కానీ 14 నెలలు గడుస్తున్న ఆ సమస్య సమస్యగానే మిగిలిపోయిందన్నారు. ఈనెల రెండవ తేదీ నుండి మారుపేరుల సమస్యతో ఇబ్బంది పడుతున్న డిపెండెంట్ పిల్లలు బెల్లంపల్లి లోని గొల్లెటి నుండి మొదలయ్యి కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ వరకు పాదయాత్ర చేస్తూ కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి టీబీజీకేఎస్ అండగా ఉంటుందని, తమకు మద్దతుగా నిలుస్తుందని అన్నారు . అనంతరం డీజీఎం పర్సనల్ వరప్రసాద్‌కి డిపెండెంట్స్ మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డిపెండెంట్స్ లతోపాటు టీబీజీకేఎస్ నాయకులు కసాన వీరభద్రం, గడప రాజయ్య వసికర్ల కిరణ్, రాసూరు శంకర్ ,బూర్గుల రవికుమార్, అశోక్, వెంకటేశ్వర్లు, తొగర రాజశేఖర్,కాజా భక్ష, షమ్మీ, రవి, శ్రీను, సిఐటియూ, ఐ ఎఫ్ టి యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ కి పటిష్ట భద్రత అవసరం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** ఈవీఎం గోడౌన్ కి పటిష్ట భద్రత, నిరంతర నిఘా అవసరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెలా తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగానే ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేకుండాఎవరిని లోపలికి అనుమతించవద్దని అధికారులకు, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. తనిఖీ చేసిన అనంతరం రిజిస్టర్ల మీద సంతకం చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ధారా ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి లోబదిలీ వర్కర్,జనరల్ మజ్దూర్‌ల పేరు మార్పు... ఇకనుండి జనరల్ అసిస్టెంట్

### బి ఎం ఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు



**ఇల్లెందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణిలో పనిచేస్తున్న బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు చేస్తూ జనరల్ అసిస్టెంట్ గా త్వరలోనే సర్కులర్ జారీ చేస్తారని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంగ్ ( బిఎంఎస్ )యాదగిరి సత్తయ్య అధ్యక్షులు తెలిపారని ఇల్లందు ఏరియా బిఎంఎస్ ఉపాధ్యక్షులు నాయని సైదులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమలో బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ అనే డిజిగ్నేషన్ సింగరేణి పరిశ్రమ చరిత్రలో ఏళ్ల తరబడి సామాజిక అసమానతలకు గురవుతు సామాజికంగా సమాజంలో యాజమాన్య ప్రతినిధులు ఏ జనరల్ మజ్దూర్ ఇటు రావయ్యా, ఆ మజ్దూర్ వాన్ని మంచినీళ్లు తెమ్మనవయ్యా అంటూ సింగరేణి కార్మికులను యాజమాన్య ప్రతినిధులు సంవత్సరాల తరబడి ఇబ్బంది పెడుతున్నారని, కార్మిక బస్తీలలో కూడా తోటి కార్మికులతో అనేక అవస్థలు పడుతూ పిల్లలు చదువుకునే కార్పొరేట్ కాలేజీలలో సోషల్ స్టేటస్ పేరుతోటి తోటి కార్మికుని పిల్లలను అవమానపరుస్తూ జరుగుతున్న అసమానతను సింగరేణి పర్యటనలో గుర్తించిన కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యుల ఆదేశాల మేరకు ఈనెల 6న జైసల్మార్ రాజస్థాన్ లో జరిగిన 2వ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారి, సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య సుదీర్ఘంగా కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యంతో చర్చించి బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ వెంటనే రద్దు పరిచారని వారు పేర్కొన్నారు. పరిశ్రమలలో గౌరవప్రదమైన తోటి కార్మికులతో ఉండే విధంగా “జనరల్ అసిస్టెంట్ గా”మారుస్తూ ఒప్పందం జరిగిన అమలుపై జాప్యం చేస్తున్న కోల్ ఇండియా యాజమాన్య ప్రతినిధులతో మాట్లాడి అమలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కొత్త కాపు లక్ష్మారెడ్డి కోరడం, వెంటనే స్పందించిన కోల్ ఇండియా యాజమాన్యం ప్రతినిధులు అమలు చేయుటకు ఆదేశాలు త్వరలోనే జారీ చేస్తామని తెలిపినట్లు ఇల్లందు ఏరియా బిఎంఎస్ ఉపాధ్యక్షులు నాయని సైదులు చెప్పారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికులు సంస్థ పుట్టిన నుండి ఇప్పటివరకు స్పందించని కార్మిక సంఘాల వైఖరిని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సింగరేణి వ్యాప్తంగా సంస్థపరంగా సోషల్ స్టేటస్ పెంచుతూ గౌరవప్రదమైన డిజిగ్నేషన్ చారిత్రాత్మకమైన మార్పు, ఒప్పందం అని, గనులలో బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికులు సంబరాలు అంబరాన్ని అంటే విధముగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది

### జర్నలిస్ట్ కప్ టికెట్ టోర్నీలో భద్రాద్రి ఫైర్ ఆఫీసర్ క్రాంతి కుమార్.





**పినపాక సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం, పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గోపాలరావు పేట గ్రామంలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంది.శుక్రవారము బి టి పి ఎస్ ఉద్యోగులు వర్సెస్ ఫైర్ డిపార్ట్మెంట్ జట్ల మధ్య మొదటి క్వార్టర్ ఫైనల్ జరగగా ఫైర్ డిపార్ట్మెంట్ తరఫున భద్రాద్రి జిల్లా ఫైర్ ఆఫీసర్ క్రాంతి కుమార్ హాజరై క్రీడలలో పాల్గొని అద్భుతమైన బ్యాటింగ్ చేశారు. ప్రేక్షకులను అలరించారు. హోరా హోరి గా సాగిన ఈ మ్యాచ్ లో ఫైర్ డిపార్ట్మెంట్ విజయం సాధించి ఫైనల్ కి చేరుకుంది.అనంతరం ఫైర్ ఆఫీసర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. నియోజకవర్గంలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిపి టోర్నమెంట్ నిర్వహించడం వలన అన్ని శాఖల ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు నెలకొంటాయని అన్నారు. నిత్యం విధి నిర్వహణలో బిజీగా, ఒత్తిడిలో ఉండే మా లాంటి ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి క్రీడలలో పాల్గోనడం మనసుకు ఉల్లాసాన్ని కలిగిస్తోందన్నారు. నేడు జరిగే ఫైనల్ పోరులో మా జెట్టు ఫైనల్లో ఉంటుందనీ అన్నీ విధాలా పటిష్ఠం గా ఉన్నా మా జట్టు క్రీడాకారులు తుది పోరుకు ఉత్తమ ప్రదర్శన కనబర్చుటకు రెడీ గా ఉన్నారు అన్నారు.

# మా జీతాలు మాకు ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తాం





### ఎంఎల్ఏ కునంనేనీ సాంబశివరావు కి వినతి పత్రాన్ని అందజేసిన గ్రామపంచాయతీ కార్మికులు

### అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎంఎల్ఏ

### ఏడవ రోజు కు చేరిన గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె

### సిఐటియు జిల్లా నాయకులు సహాయ కార్యదర్శి డి వీరన్న, జిల్లా నాయకులు భూక్యా రమేష్ పిలుపు

**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** సీఐటీయూ , కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా ప్రతి నెల 12,500 రూపాయలు ఫిక్స్ వేతనం ఇస్తున్నారని, అయిన కూడా రోజంతా కష్ట పడి పనిచేస్తూ, గ్రామాలన్నీ శుభ్రత గా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ , గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్న కార్మికులకుచాలి చాలని వేతనాలు సరిపోక జీవితాలను వెళ్లదీస్తున్న వారికి అధికారులు అండగా ఉండకుండా గత నెల నుండి పాలకవర్గం లేదు అనే తప్పుడు నిర్ణయాలతో జీతాలు తగ్గిస్తూ 9500 ఇస్తామని చెప్పడం వల్ల అన్యాయానికి గురవుతున్న నేపథ్యంలో ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు కి ప్రతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటి జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ గ్రామపంచాయతీ కార్మికులు ఉమ్మడిగా కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలా అధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని, తప్పుడు నిర్ణయాలతో మా బతుకులు ఆగం అవుతా యని, లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో ఉన్న ఆరు పంచాయితీల కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సమస్య పరిష్కారం అయ్యేవరకు కొనసాగించే అవకాశం ఉందని అన్నారు. హామీలి గ్రామపంచాయతీ కార్మికులు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్షణమే కలెక్టర్‌తో జిల్లా గ్రామ పంచాయతీ అధికారితోమాట్లాడి న్యాయంచేస్తానని హామీ ఇచ్చారు.

### మా మాకు ఇచ్చేవరకు పోరాటం కొనసాగుతుంది

గ్రామ పంచాయితీ కార్మికుల శిబిరాన్ని సందర్శించి , సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. మద్దతు తెలిపిన వారిలో సీఐటీయూ డి వీరన్న,భూక్యా రమేష్ ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కార్మికుల సమ్మె కు మద్దతు సంపూర్ణంగా ఉంటుందని, దశల వారీగా ఉద్యమాలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేద్దాం అన్ని అన్నారు. అధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని అన్నారు. చాలి చాలని వేతనాలు అమలు చేస్త ప్రతిఘటన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

### మండలంలో 6042 పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ



**జూలూరు పాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కార్యాలయ సూపర్నెంటెంట్ తాలూరి రవి పర్యవేక్షణలో వైద్య అధికారులు, అంగన్వాడీ సూపెర్వైజర్ లతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏడాది నుంచి 19 ఏళ్ల వయసు ఉన్న పిల్లలు 6042 మంది ఉన్నారని,వారందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు అందివ్వడం జరుగుతుందన్నారు.నులిపురుగులు నిర్ములనే లక్ష్యంగా పనిచెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామకృష్ణ, అంగన్వాడీ సూపవైజర్ లు శకుంతల,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని బోనకల్లు గ్రామంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో గుడ్డురు వెంకటేశ్వర్లు – గోవిందమ్మ దంపతుల ద్వితీయ కుమార్తె శిల్ప వివాహ మహోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. కోట రాంబాబు, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు భూక్య సైదా నాయక్, చిలక వెంకటేశ్వర్లు, పాసంగులపాటి కోటేశ్వరరావు, రేగళ్ల వీరయ్య పొంగులేటి అభిమానులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### – ఆళ్లపాడులో అలముకున్న విషాదఛాయలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని కలకోట గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఆళ్లపాడు గ్రామానికి చెందిన తాళ్లూరు నాగేశ్వరరావు(55) టీవీఎస్ వాహనంపై మధిర వెళ్లి తిరిగి ప్రయాణంలో తన గ్రామానికి వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న స్కూటీ ఢీకొనడంతో నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై మధుబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ జడ్పీటిసి పరామర్శించిన ఎమ్మెల్సీ

### – ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న సింగరేణి మండలం మాజీ జడ్పీటిసి వాంకుడోత్ జగన్ ను ఈరోజు ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ పరామర్శించారు. సింగరేణి మండలం భాగ్యనగర్ తండా లో గల జగన్ ఇంటికి వెళ్లి, ప్రమాదం కి గల కారణాలు వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటిసి ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, అడపా పుల్లారావు, మాజీ సర్పంచ్ బానోత్ కుమార్, శివరాత్రి అచ్చయ్య, బత్తుల శ్రీనివాసరావు, బాణోత రాందాస్, ఇస్లావత్ బన్సీలాల్, సిద్ధంశెట్టి నాగయ్య, జాలా సాంబ, షేక్ ఖాజావలి, యాకూబ్ పాషా, షేక్ సలీం, గుగులోత్ భాస్కర్, బాబూలాల్, సూక్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పలకరింపులు... పరామర్శలు..

### –ప్రమాద బాధిత కుటుంబానికి,క్షతగాత్రులకు అన్ని విధాలుగా అండగా ఉంటా



### –మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్)**

గతనెల 31 తేదీన బోనకల్ లో ట్రాక్టర్ బోల్తా ఘటనలో మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ ఇంటికి శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వరమ్మ కుమారుడు ఆంధ్రప్రభ విలేకరి యార్లగడ్డ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలన్నారు. మంత్రి వస్తున్న సమాచారం తెలుసుకున్న క్షతగాత్రులు మరీదు పద్మ, మొర్ల శైలజ, మరీదు శైలజ, పెదగౌండ్ల వెంకటరమణ, గద్దె పుల్లమ్మ, పసల త్రివేణి, మరీదు ధనలక్ష్మి లు అక్కడకు రావడంతో వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు అనంతరం మంత్రికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇప్పించేలా చూడాలని వినతిపత్రం అందజే శారు. ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కాగానే, కేటాయింపులు జరిపేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, నాయకులు బండి వెంకటేశ్వర్లు ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, భూక్య సైదా నాయక్, మరీదు శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, భూక్య భద్రు నాయక్, తోటకూర వెంకటేశ్వర్లు, గంగుల గోపి యాదవ్, బీరెల్లి కృష్ణ, బీరెల్లి వాసు, యార్లగడ్డ కృష్ణయ్య, అంతోటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికీ తీవ్ర గాయాలు

### – ఒకరి పరిస్థితి విషమం.





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** పెనుబల్లి మండలం లో జరిగిన వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. లంకపల్లి గ్రామ శివారులో శుక్ర వారం ఉదయం మండాలపాడు గ్రామానికి చెందిన రావిలాల పవన్ సాయి తన సోదరిని స్కూల్ బస్సు మండాలపాడులో మిస్ అవ్వడంతో బస్సు ఎక్కించేందుకు లంకపల్లి వరకు బైక్ పై వెళ్ళాడు. తన సోదరిని బస్సు ఎక్కించి తిరిగి మండాలపాడు వస్తుండగా లంకపల్లి శివారులో ఖమ్మం వైపు వెళుతున్న డీసీఎం వ్యాన్ ఢీ కొట్టడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నుండి హైదరాబాద్ కు తరలించారు. పవన్ సాయి బీటెక్ చదువుతున్నాడు. యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన వేముల కృష్ణయ్య అనే వృద్ధుడు పొలం పనులు చూసుకుని సైకిల్ పై కి ఇంటికి వెళుతుండగా పెనుబల్లి వద్ద జాతీయ రహదారిపై కొత్తగూడెం నుండి ఏలూరు వెళుతున్న కారు ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## మంత్రి పొంగులేటికి బోనకల్‌లో ఘన స్వాగతం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏపీలోని గుంటూరులో ఓ శుభ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో శుక్రవారం బోనకల్ చేరుకున్న మంత్రి పొంగులేటికి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మంత్రి పదవి చేపట్టిన తర్వాత తొలిసారిగా పొంగులేటి బోనకల్ కు చేరుకోవడంతో ఆ పార్టీ నాయకులు, అభిమానులు, సానుభూతిపరులు, యువత పెద్ద ఎత్తున పంచాయతీ కార్యాలయం కూడలి వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆ పార్టీ నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ నాయకులను పేరుపేరునా పలకరిస్తూ ప్రతి ఒక్కరి క్షేమ సమాచారాలను తెలుసుకుంటూ కరచాలనం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, కాంగ్రెస్ నాయకులు బండి వెంకటేశ్వర్లు, భాగం నాగేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, ములకారపు రవి, గంగుల గోపి యాదవ్, బీరెల్లి కృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, బీరెల్లి వాసు, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, భూక్య బద్రి నాయక్, చిలక వెంకటేశ్వర్లు, తోటకూర వెంకటేశ్వరరావు, నరోత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మానవ హక్కులు ప్రచారం చేయుటకు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు అనుమతి ఇవ్వాలి

### –హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం.



**ఫిబ్రవరి 07(వైరా టౌన్ సూర్య న్యూస్):–** బహుజన అభ్యుదయ సేవా సమితి అనుబంధ సంస్థ అయిన హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా ఇప్పటికే జూనియర్ కళాశాల, హైస్కూల్ లలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు, డ్వాక్రా మహిళలకు, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీ లకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు మానవ హక్కులు – చట్టాలపై అవగాహన కల్పిస్తూ చాలా కార్యక్రమాలు చేసిందని బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం అన్నారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ లో రాష్ట్ర వ్యాప్తంగా 40 మంది కార్యకర్తలు వారి పనులు వారు చేసుకొంటూ,తమ విలువైన కొంత సమయాన్ని కేటాయించి, సామాజిక దృక్పథంతో స్వచ్ఛందంగా పనిచేస్తున్నారు.సామజిక భాద్యత కలిగిన పనిచేస్తున్న మాకు కొన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్,హైస్కూల్ హెడ్ మాష్టర్లు, ఆయా డిపార్ట్మెంట్ ల అధికారులు ఒక గంట జరిగే సదస్సుకి సమయాన్ని ఇవ్వకుండా నిరాకరించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. చట్టాలపై సరియైన అవగాహన లేక యువత పెడత్రోవపట్టి, డ్రగ్స్, గంజాయి, ఆల్కహాల్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,చట్టాలపై అవగాహన లేక సామాన్య ప్రజలు సామజికంగా, ఆర్థికంగా దోపిడీకి గురి అవుతున్నారని,మానవ హక్కులు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన భాద్యత అధికారులపై ఉందని, అటువంటి భాద్యత మాలాంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తుంటే అభినందించాల్సింది పోయి, కొంతమంది అధికారులు అనుమతి నిరాకరిస్తున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, స్వచ్ఛంద కార్యకర్తలను ప్రోత్సాహించి మానవ హక్కులను ప్రచారం చేయడానికి అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనను అసెంబ్లీలోప్రవేశపెట్టి నందుకు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

వైరాసూర్యమేజర్ న్యూస్:-

ఖమ్మం జిల్లా వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాదిగలు మాదిగ ఉప కులాల 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి తెరతిసిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ సందర్భంగా వైరా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు మురళి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకి మరియు స్థానిక శాసనసభ్యులు మాలో రాందాస్ నాయక్ కి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపే వారికి పాలాభిషేకం చేసిన ఎస్సీ మాదిగలు, మాదిగ ఉప కులాలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి మాదిగ మాదిగ ఉపకులాల ఎస్సీ వర్గీకరణ దేశంలో ఏ రాష్ట్రం అమలుపరచని విధంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి మా దగ్గర మాదిగ ఉప కులాల చిరకాల కలను సహకారం చేసినందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ రాష్ట్రంలో గత పదేళ్లు పరిపాలించిన టిఆర్ఎస్



మాదిగల పూర్తిగా నిర్లక్ష్యం చేసే కాలయాపన చేసి మాదిగలను మాదిగ ఉప కులాలను చిన్న చూపు చూసింది కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును వెంటనే అసెంబ్లీలో ప్రవేశపెడతాయని స్వాగతించి ఈనాడు ఆరు నెలల వ్యవధిలోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టి మాదిగల అభ్యున్నతి కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని ముందు ముందు కూడా మాదిగలను మాదిగ ఉప కులాలను వారి ఆర్థిక రాజకీయ విద్య ఉద్యోగం లాంటి ప్రతి విషయానికి సహకరిస్తుందని ఇది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఈ సందర్భంగా కొనియాడారు...ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ తడికమళ్ళ నాగేశ్వరరావు, పమ్మి వెంకయ్య, తెళ్ళూరి వీరయ్య, మెరుగు రత్నరాజు, వేల్పుల రత్న భరత్, నారపోగు రవి, దాసరి నాగరాజు, తాటి పుల్లయ్య వేల్పుల మురళి, మోదుగు వెంకటి, మోదుగు శ్రీహరి, ఇనపనూరి రమేష్, మీరా, పమ్మి విజయ్ రాజు, ప్రేమ్ రాజు, పమ్మి గోపాల్ రావు, రామరావు, అనిల్, ప్రవీణ్, కళ్యాణ్, బలరాం, యాకోబు, కాకాటి ఏసు, పమ్మి ప్రసాద్ (సైదులు), భూపతి రావు, పాల్గొన్నారు.

# టిఎన్జీవోస్ నేతలకు నర్సింగ్ అసోసియేషన్ సన్మానం

ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:







జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు ను నర్సింగ్ అసోసియేషన్ ఘనం గా సన్మానించింది. కార్యక్ర మంలో తెలంగాణ నర్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షు రాలు సుశీల, కార్యదర్శి సుబ్బమ్మ, బి స్వరూప రాణి, R .సామ్రాజ్యలక్ష్మి, వై విజయశ్రీ ,మెహ్రారున్నిసా, జీ .శారద , ఎస్కే బీజాన్బీబి సిహెచ్, అనిత ఎన్ .ఉమా టి ,రాధిక ఎన్.అరుణ, బి ,గౌతమి ఆర్ ,రజిత S.అనురాధ ఏ .గౌతమి జీ. శ్రీలత ఎం .స్వరాజ్యం , ఏం.మల్లీశ్వరి, ముఖీద్, కరణ్ సింగ్, రవికుమార్, శ్రీకాంత్, చంద్రశేఖర్, రాజు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



ప్రభుత్వ జూనియర్ కళాశాల కామేపల్లి నందు ఘనంగా జరిగిన కళాశాల వార్షికోత్సవ వేడుక ప్రభుత్వ జూనియర్ కళాశాల కామేపల్లిలో 2024 2025 విద్యా సంవత్సర కళాశాల వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ జి నరేష్ కుమార్ అధ్యక్షతన ఈ సమావేశ వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా కళాశాలలోని సెకండ్ ఇయర్ విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు చెప్పటంతో పాటు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన తమ అనుభవాలను పంచుకోవడం జరిగింది మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో మొదటి రెండవ సంవత్సర విద్యార్థులు విద్యార్థులు అందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఒక్కొక్కరిగా మాట్లాడుతూ విద్యార్థులందరికీ వీడ్కోలు సమావేశం శుభాకాంక్షలు తెలియజేసి మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణుల వ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీ కె వినోద్ బాబు శ్రీమతి కె రేవతి లక్ష్మి శ్రీ ఎం శ్రీనివాస్ శ్రీ డి శ్రీనివాసరావు డాక్టర్ ఎస్ కే అక్బర్ పాషా ఎండి రషీద్ డి భాస్కర్ ఎస్.కె గౌస్య బేగం ఆఫీస్ సిబ్బంది ఎం ఫాషా పి వెంకటరత్నం వై శివ పాల్గొన్నారు.

# భూక్య హనుమకు నివాళి అర్పించిన స్విమ్మర్స్ అసోసియేషన్

## - సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి

మధిర, సూర్య మేజర్ న్యూస్:

మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆడిట్ కమిటీ సభ్యులు మాజీ కోశాధి కారి స్వర్గీయ భూక్య హనుమకు మధిర సిమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు హనుమకు ఘనంగా నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు.శుక్రవారం అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మధిర పెద్ద చెరువు ట్యాంక్ బండి పై సిమ్మర్స్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి భూక్య హనుమా చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ జనవరి 19వ తేదీ ఆకస్మికంగా మృతి చెందిన భూక్య హనుమా మరణం సిమ్మర్స్ అసోసియేషన్ కు తీరని లోటు అని అన్నారు. అసోసియేషన్ లో అన్ని కార్యక్రమాలు తన బుజస్కందాలపై వేసుకొనిపనిచేసేవాడని కుటుంబ సభ్యుడి లాగా అందరితో కలిసిపోయి అందర్నీ నవ్వుతూ పలకరించే వాడని గుర్తు చేసుకొంటూ భావోద్రేకానికి గురయ్యారు.వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి యొక్క పిల్లల చదువు



విషయంలో కుటుంబానికి అసోసియేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆవుల సంతోష్ కుమార్, లింగంపల్లి అప్పారావు రెయిన్బో రాంబాబు, చల్ల సత్య నారాయణ, గండూరి రాంబాబు, కళ్యాణపు పూర్ణచంద్రరావు, జంగా శ్రీనివాస్ రెడ్డి, రంగిశెట్టి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాద్, అబ్దుల్ హనీఫ్, ఈర్ల శ్రీశైలం, చలువాది రాజశేఖర్, ఉప్పెర సాంబశివారెడ్డి, తూములూరి రాజా, కస్తాల సతీష్, వేముల నవీన్ కుమార్, కలర్స్ పాష, శాఖమూడి బ్రహ్మయ్య, కడం వెంకటేశ్వరరావు, వందనపు శ్రీనివాసరావు, మార్త శ్రీనివాసరావు, మేకల ఉపేంద్ర, బొడ్డుపల్లి రామకృష్ణ, వట్టి సైదులు, కోలా ప్రసాద్, కొల్లి నరసింహారావు, నంబూరి మురళి, దాచేపల్లి రాము, ఎల్వి రెడ్డి, కొత్తూరు నరసింహారావు, గొల్లపల్లి శ్రీనివాస చారి, దుర్గాప్రసాద్, ఐలూరి కృష్ణారెడ్డి, మస్తాన్ రెడ్డి, లగడపాటి తిరుపతిరావు, మందపల్లి రాంబాబు, శేఖర్ రెడ్డి, బంటి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం నమోదుకు శ్రీకారం చుట్టిన పెద్ద గౌడ్

## :- డాక్టర్ కేశగాని రాజశేఖర్

వైరా టౌన్(సూర్య న్యూస్):-



మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో తరతరాలుగా డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ కుటుంబం పెద్దగౌడ్ గా ఉంటూ గౌడ కుటుంబాలన్నీ ఒకటిగా ఉండాలన్న ఉద్దేశంతో శుక్రవారం గ్రామంలో గౌడ సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో సభ్యత్వ గౌడ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంరాష్ట్రంలో ఉన్న గౌడ కుటుంబాలకు రావలసిన రాయితీలు వెంటనే కోరారు. పాలడుగులో ప్రారంభమైన సభ్యత్వ నమోదు జిల్లాలో ఉన్న గౌడ కులస్తులందరూ సభ్యత్వం కలిగి ఉండాలన్నారు.ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎక్సైంజ్ ఆఫీసర్స్ సీతారాం,రత్నాకర్ లు హాజరై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దలు కోసూరిపెద్ద వెంకయ్య,చిన్న వెంకయ్య, పొట్టపల్లి శ్రీనివాసరావు,కేశ గాని నరసింహారావు,కేశగాని చంద్రశేఖర్,కోసూరు కృష్ణ,కోసూరి గోపాలకృష్ణ,కోసూరి రామకృష్ణ కోసూరి వెంకటరమణ, వడ్డెబోయిన శ్రీను,వడ్దే బోయిన ప్రసాద్,తోట ప్రభాకర్ తోట చలపతి,కేసగాని వెంకటేశ్వరరావు,కేశగాని వెంకన్న,కేశగాని సురేష్,కేశగాని నరేష్, పొట్లపల్లి చిన్న ఆగయ్య, పొట్లపల్లి గోవిందరావు, కోసూరు చిన్న కృష్ణ,కోసూరి సాయి లు పాల్గొన్నారు.

# పురపాలక సంఘ ప్రధమ వైస్ చైర్మన్‌ని సన్మానించిన పిఆర్టియు మండల శాఖ

వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-



స్థానిక పురపాలక సంఘం లో ప్రథమ వైస్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు పురపాలక సంఘ ప్రజలకు ప్రజా సేవ చేసి పదవి విరమణ చేసిన ముళ్ళపాటి సీతారాములుని ఆయన స్వగృహంలో పిఆర్టియు వైరా మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా ఉపాధ్యాయుల సంక్షేమ కోసం నిరంతరం పనిచేసే సంఘం పిఆర్టియు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సీనియర్ బాధ్యులు గరికపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ (DSN), పిఆర్టియు జిల్లా కార్యదర్శులు యన్.జాన్, కారుమంచి దయాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పాటి.రామచంద్రయ్య, మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన స్థాయిలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలి....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -బోధన నాణ్యతపై హెడ్ మాస్టర్ లు దృష్టి సారించాలి

-10వ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

-విద్యలో మనం సాధిస్తున్న విజయాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

-మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన స్థాయిలలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు విద్య అందుతుందన్న నమ్మకం తల్లిదండ్రులకు కల్పించాల్సిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన పద్ధతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పిల్లలకు పాఠ్యాంశం సులభంగా అర్థమయ్యేలా బోధన జరగాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు, సబ్జెక్టు బోధించే అంశంలో ఉపాధ్యాయుల దగ్గర ఏవైనా లోపాలు ఉన్నాయా గమనించి అవసరమైన సలహాలను టీచర్లకు హెడ్ మాస్టర్ లు సూచించాలన్నారు. మార్కులపై మాత్రమే కాకుండా పిల్లలకు ఎంత వరకు అర్థం అవుతుంది, చివరి బెంచ్ విద్యార్థికి కూడా సబ్జెక్టుపై ఆసక్తి కల్గించేలా చేయాలని, టీచర్లకు అవసరమైన గైడెన్స్, శిక్షణ అందించాలని అన్నారు. పాఠశాల తరగతి గదిలో పిల్లలతో ఇంటరాక్షన్ ఎక్కువ జరగాలని, పిల్లల ఏకాగ్రత పెంచేలా బోధన చేయాలని అన్నారు. కొంత వెనుకబడిన విద్యార్థులతో ప్రత్యేకంగా కూర్చుని మాట్లాడాలని అన్నారు. రాబోయే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టేలా తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి అర్హతకు 10వ తరగతి మార్కులే ప్రధానమని, ఉద్యోగ ఇంటర్వ్యూకు వెళ్ళినప్పుడు 10వ తరగతి మార్కులను చూస్తారే గాని ధనిక, పేద వర్గాలని చూడరని అన్నారు. మనమంతా దృఢ సంకల్పంతో, పట్టుదలతో పనిచేస్తే మన పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని, తద్వారా రాబోయే తరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగం వైభవానికి మనమంతా కలిసి పని చేయాలని, ఒకే రోజు అద్భుతమైన మార్పు సాధ్యం కాకపోయినా పాజిటివ్ డైరెక్షన్ వైపు మనం పని చేయడం ప్రారంభిస్తే కొన్ని సంవత్సరాల తర్వాత ప్రభుత్వ విద్యలో అద్భుతమైన మార్పులు వస్తాయని, విద్యతో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని కలెక్టర్ తెలిపారు. అమ్మా, నాన్నలతో పాటు పిల్లల భవిష్యత్తును మంచి మార్గంలో నడిపించే అవకాశం గురువుకి దొరుకుతుందని, విద్యార్థులు మంచి విద్యను అందించి వారి జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు పిల్లల కోసం పని చేస్తున్నా మన్న బాధ్యతను దృష్టిలో ఉంచుకోవాలని, ఉపాధ్యాయుడిగా ఎంత మందిని పిల్లలను ప్రయోజకులుగా చేశామనేది ముఖ్యమని, మన వల్ల ఇంత మంది పిల్లలు ప్రయోజకులు అయ్యారంటే మనకు గర్వంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు ఉన్న ఆసక్తులను గమనించి వారిని ఆ రంగాలలో ప్రోత్సహించాలని, పరీక్షలపై విద్యార్థులకు ఉన్న భయాన్ని తొలగించి, నమ్మకంతో సునాయసంగా పరిక్షలు రాసేందుకు కృషి చేయాలని, విద్యార్థుల విద్యా స్థితి గతులను పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు సహాకారం అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయు లకు సూచించారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పంచసూత్రాలైన ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను సంప్రదించాలని, సరైన కారణాలు తెలుసుకొని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల కొంతమంది ప్రజలకు ఉన్న అపోహలు తొలగించే దిశగా, విద్యా వ్యవస్థలో ప్రభుత్వం నూతనంగా కల్పిస్తున్న వసతులు, పాఠశాలలో మారుతున్న బోధన పద్ధతులు, వస్తున్న ఫలితాలపై ప్రచారం కల్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న స్థితిగతులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు, అలాగే మన విద్యార్థులు సాధించిన ఫలితాలు అందరికి, ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసే లాగా చేయాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం..





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలయపాలెం మండలంలోని మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శుక్రవారం ఎపిడి ఎండి న్యూయురుద్దీన్, ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు తాసిల్దార్ పివి రామకృష్ణ , చేతుల మీదుగా ప్రారం భించారు. అనంతరం ఏపీడి ఎండి నుయుద్దీన్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు మండల కేంద్రంలోని స్వశక్తి సంఘం సభ్యురాలు అయిన షేక్ మైబు కి మంజూరు అయినా క్యాంటీన్ ను ప్రారంభించారు. మహిళా శక్తి కార్య క్రమంలో భాగంగా స్త్రీలు అన్ని విధాలుగా ఆర్థిక అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మహిళా శక్తి టీ క్యాంటీన్ ను అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో , ఈ కార్యక్రమంలో ఏపిఎం కొట్టె వెంకటేశ్వర్లు తాసీల్దార్ రామకృష్ణ సిసి లు బండ్ల నాగేద్వారావు రేణుక రవి జై పాల్ దేవసుందర్ పాల్గొన్నారు.


# ట్రాక్టర్ ప్రమాద బాధితులకు మంత్రి పొంగులేటి పరామర్శ

**బోనకల్ : సూర్య న్యూస్:**



ఇటీవల బోనకల్ మండల పరిధిలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందిన ఓ మహిళ కుటుంబాన్ని, గాయపడిన పలువురు మహిళలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా బోనకల్ లోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన గూడూరు వెంకటేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అంబేద్కర్ సాక్షిగా... రాజ్యాంగంపై ప్రమాణం చేసి...-ఒకటైన యువ జంట



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

అంబేద్కర్ సాక్షిగా రాజ్యాంగంపై ప్రమాణం చేసి వివాహం చేసుకొని ఒక్కటైయ్యారు ప్రశాంత్, నాగజ్యోతి అనే యువతీ యువకులు. పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో హంగు ఆర్భాటాలు, మేళతాళాలు, వేదమంత్రాలు, ప్రార్థనలు లేకుండా మతాలకు సాంప్రదాయాలకు అతీతంగా వినూత్నంగా వివాహం జరిపించారు. టేకులపల్లి గ్రామాంలో చెందిన వరుడు ప్రశాంత్ జార?ండ్లో సిఐఎస్ఎఫ్ గా, వధువు నాగ జ్యోతి విజయవాడలో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ పెద్దల అంగీకారంతో ఆదర్శవంతమైన వివాహంతో దంపతులయ్యారు. వరుడు ప్రశాంత్ మేనమామ బూరుగు వెంకటేశ్వర్లు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల గౌరవంతో అంబేద్కర్ భావజాలం కలిగిన వ్యక్తిగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజ్యాంగం సాక్షిగా తన మేనల్లుడు వివాహం జరిపించారు. 2003లో భూపతి పురుషోత్తం ఈ విధంగా ఆదర్శ వివాహన జరిపించినట్లు 21 సంవత్సరాలు తరువాత అంబేద్కర్ సాక్షిగా వివాహం జరిపించినట్లు భూరుగు వెంకటేశ్వరరావు తెలిపారు. వివాహ కర్తలుగా పత్తిపాటి వెంకటేశ్వరరావు, కొచ్చర్ల శ్రీనివాసరావు, మీసాల రామచంద్రరావు వ్యవహరించారు. ఈ ఆదర్శ వివాహానికి మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య, బంధుమిత్రులు, గ్రామస్తులు హాజరై వధూవరులను అభినందించారు.

# నలుగురు మిలీషియా సభ్యుల అరెస్ట్



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని తాలిపేరు ప్రాజెక్ట్ వద్ద సిఐ రాజువర్మ, నేతృత్వంలో చర్ల పోలీస్, సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీలలో నలుగురు మావోయిస్టు మిలీషియా సభ్యులను అరెస్ట్ చేసారు. అరెస్ట్ కాబడిన వారిలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పోలంపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కమిటీ ఏసిఎం గట్టుపల్లి ఊర అలియాస్ సోమన్న, సుక్మా జిల్లా చింతల్ నార్ పోలీస్ స్టేషన్ పరిధి మొరపాల్ గ్రామానికి చెందిన జేగురుగొండ ఏరియా కమిటీ సభ్యుడు మడకం ఉంగ అలియాస్ దేవ, దంతెవాడ జిల్లా అలనర్ గ్రామానికి చెందిన జేగురుగొండ ఏరియా కమిటీ సభ్యురాలు కణితి లక్కే అలియాస్ మంజు, సుక్మా జిల్లా గొండపల్లి గ్రామానికి చెందిన పామేడు ఏరియా కమిటీ సభ్యురాలు సోడి చుక్కి ఉన్నారు. అరెస్టయిన వారి వద్ద నుండి 30 కరపత్రాలను స్వాదీన పరుచుకున్నట్లు సిఐ రాజువర్మ తెలిపారు. మావోయిస్టు పార్టీ సభ్యులు జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవనం గడపాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు నర్సిరెడ్డి, కేశవ్, సి ఆర్ పి ఎఫ్ అదికారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో 2వ రోజు శ్రీ శివాలయ ప్రతిష్ట, మహాకుంభాభిషేక మహోత్సవాలు







**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –**
మండల పరిధిలోనికేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనముగా నిర్మించిన శ్రీ శివాలయంలో శ్రీ స్వామివారి, పరివార దేవతా సహిత జీవధ్వజ పాంచాహ్నిక దీక్షా ప్రతిష్టాపన, అమ్మవారి పంచమ పుష్కర (షష్టాబ్ది) పూర్వక మహాకుంభాభిషేక మహోత్సవములు ఈనెల 06 వ తేదీ ప్రారంభించబడినవి. 2వ రోజు ప్రతిష్టా మహోత్సవములో "గణపతిపూజ, అగ్నిమథనము, అగ్నిప్రతిష్టా, షాట్సాత్రం మూలమంత్ర హోమములు 10–30 ని?లకు భక్తులు పసుపు బిట్టలతో నీళ్ళ బింద లతో ఊరేగింపుగా దేవాలయమునకు చేరుకొని ప్రదక్షిణలు అనంతరం ప్రతిష్టా మూర్తులకు జలాధివానము నిర్వహించారు. మహిళ భక్తులచే సామూహిక కుంకుమపూజ నిర్వహించినారు. శుక్రవారమును పురస్కరించుకొని అమ్మవారికి పంచామృతాభిషేకం, అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. చండీహోమం చతుర్ధిక్షసహిత సర్వతో భద్ర మంటపహోమములు, నీరాజన మంత్రపుష్పం చతుర్వేద స్వస్తి తీర్థప్రసాద వినియోగం జరిగినవి. అదేవిధంగా శనివారం ఉదయం 8–00 గంటలకు "గణపతిపూజ, కర్మణ: పుణ్యాహావచనము, పంచామృతపంచగవ్య అధివానము, మూల మంత్ర హోమములు 10–30 ని?లకు ప్రతిష్టా మూర్తులకు క్షీరాభిషేకము కలదు కావున భక్తులు స్వహస్తములతో చేసుకోవచ్చును. మధ్యాహ్నం ప్రభూత బలిహరణ అనంతరం ప్రతిష్టామూర్తుల గ్రామోత్సవము నిర్వహించబడును.

# రాబోయే స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల ఎన్నికలకు ముందస్తు ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలని: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాబోయే స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చిన స్థానిక పోలీస్ అధికారులు అప్రమత్తంగా వుంటూ. శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల బందోబస్తు పోలీసులకు సవాల్‌గా మారకుండా ముందస్తుగా పోలీస్ అధికారులు బందోబస్తుకు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్లు, బూత్‌ల వద్ద పరిస్థితులు, వనరులపై వివరాలు సేకరించాలని సూచించారు. సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేటగిరీల్లో పోలింగ్ బూతలను విభజించే మేరకు బందోబస్తుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంబంధిత నేరాల చరిత్ర ఉన్న వారు, రౌడీ షీటర్లు, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఎవరెవరిపై కేసులు ఉన్నాయనే వివరాలను పోలీస్ స్టేషన్ల వారీగా సేకరించి, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ అధికారులు ప్రణాళికలు రూపొందించాని సూచించారు. అదేవిధంగా ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తద్వారా నిందుతులకు శిక్ష పడి నిజమైన బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాదరావు , ఏసీపీ వేంకటేష్, సాంబారాజు, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి దంపతుల ఆశీర్వాదం



**గుంటూరు : సూర్య(మేజర్ న్యూస్)**
గుంటూరులోని శ్రీ కన్వెన్షన్స్ లో శుక్రవారం జరిగిన యర్రం శ్రీనివాస రెడ్డి కుమారుడు జగదీశ్వర్ రెడ్డి – శ్రీ నిఖిల వివాహ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆయన సతీమణి పొంగులేటి మాధురి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి





**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
ఫిబ్రవరి 7 ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బుడిదంపాడు రైతు వేదిక వద్ద బుడదంపాడు వైపు వెళ్తున్న టూ వీలర్ బైక్ రైడర్స్ గుర్తుతెలియని వాహనం అంటున్నారు ప్రమాద స్థలములో ద్విచక్ర వాహనాలు ఉన్నాయి ఎదురు ఎదురుగా ఢీకొన్నాయని కొంతమంది అంటున్నారు. కాని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. పూర్తి వివరాలకు వెళ్తే తేజావత్ వీరబాబు తండ్రి వెంకటేశ్వర్లు 35, భూక్యా విజయ్, s/o కృష్ణ, బోత్ పువ్వాడ ఉదయ నగర్ కాలనీ వాసులుగా గుర్తించారు. రఘునాథపాలెం సిఐ ప్రమాద స్థలికి చేరుకున్నారు కేసు విచారణ చేసి దర్యాప్తు చేస్తున్నారు సిఐ పర్యవేక్షణలో మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగింది.

# ముసలమడుగు గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా వైద్యాధికారి



**వైరా టౌన్ (సూర్య న్యూస్ ):–**
మండల పరిధిలోని ముసలిమ దుగు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను శుక్రవారం జిల్లా వైద్యాధికారి శ్రీమ తి డాక్టర్ కళావతి భాయ్ సందర్శించారు. సికల్ సెల్ అనిమియా కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి అనిమియా పై అవగాహన కలిగించారు. అనంతరం రక్త నమూనాలు సేకరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందు నాయక్, ఎన్హెచ్ఎం జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీమతి దుర్గ, ఆర్బిఎస్కె వైద్యాధికారులు శిరీష, వైరా ప్రభుత్వ వైద్యాధికారిడాక్టర్ ఉదయలక్ష్మి, శ్రీనివాస్, కరణసింగ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డిజిటల్ పంట పొలాలను పరిశీలన....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ ....**
మండలంలోని తురకగూడెం గ్రామంలో డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయం విస్తరణ అధికారులు అందరూ పకడ్బందీగా పంట నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏ ఈ ఓ లు పంట నమోదు ఎటువంటి పొరపాట్లు లేకుండా చేయాలని తద్వారా పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు ఉండవని తెలిపారు. అనంతరం కూసుమంచిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం పామ్ ఆయిల్ సాగుపై రైతులు ఆసక్తి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక మరియు రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 8, ఫిబ్రవరి 2025

# సాయి ఎక్స్ లెంట్ స్కూల్ విద్యార్థులకు యోగా శిక్షణ





## యోగా చేయడం వల్ల ఏకగ్రత పెరుగుతుంది:ట్రైనర్ ప్రమీల

## నేటి యువతకు యోగా ఎంతో అవసరం:కరస్పాండెంట్ కృష్ణప్రసాద్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని సాయి ఎక్స్ లెంట్ స్కూల్ లో శుక్రవారం ఆయుష్ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు యోగా నిర్వహించారు. ఆయుష్ యోగ ట్రైనర్ ప్రమీల మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ధ్యానం చేస్తే మానసిక ఒత్తిడి తగ్గడం, చురుగ్గా ఉండడానికి యోగా సహాయ పడుతుందని తెలిపారు. మానసిక దృఢత్వానికి,సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని, యోగా వలన మెదడు పనితీరు మెరుగౌతుందని,రక్త రక్తపోటు దరిచేరదని,ఊపిరితిత్తులు మెరుగై వాటి పనితీరు సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. మానసిక ఆందోళన, దీర్ఘకాలిక వెన్నునొప్పి, మధుమేహ వ్యాధిగ్రస్తులు యోగా చేయడం వల్ల ఉపశమనం పొందవచ్చు అన్నారు.కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్(కెపి)మాట్లాడుతూ నేటి యువతకు యోగా ఎంతో అవసరమని,యాంత్రిక జీవితంలాగా ప్రతి విద్యార్థి చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని,దీంతో బాల్యం నుంచే వారు పలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు.విద్యార్థులు ఏకాగ్రత కొరకు విధిగా యోగా చేయడం అలవర్చుకోవాలని,యోగా చేయడం వల్ల కలిగే లాభాలను దృష్టిలో ఉంచుకొని సాయి ఎక్స్ లెంట్ స్కూల్లో యోగాను నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# ఉత్సాహంగా ముగిసిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు





**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )-** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు స్థానిక పాల్వంచ పట్టణ కేంద్రంలో రెండు రోజుల పాటు సాగిన ఈ మహాసభలు విద్యార్థులలో చైతన్య వాతావరణాన్ని నింపాయి. స్వాతంత్ర్యం,ప్రజాస్వామ్యం, సోషలిజం పునాదులపై సైద్ధాంతికంగా సుధీర్ఘ చర్చలు జరిపి విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి ఖమ్మ జిల్లాలో అలాగే జిల్లాలు విడిపోయిన తరువాత కూడా ప్రభుత్వ విద్యారంగ, విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనేక పోరాటాలను చేయడంలో ఎస్ఎఫ్ఐ ముందంజలో ఉంది. ఈ మహాసభలో ప్రతినిధులు విద్యారంగ సమస్యలపైన అనేక తీర్మానాలను రూపొందించారు. మహాసభల అనంతరం అధ్యక్ష , కార్యదర్శులుగా మందా. నాగకృష్ణ , భయ్యా. అభిమన్యు ని ఎన్నుకోవడం జరిగింది. 7మంది ఆఫీస్ బేరర్లతో మొత్తం 21 మంది జిల్లా కమిటీ ఎన్నిక అవ్వడం జరిగింది. రెండు రోజుల పాటు నిర్వహించిన మహాసభల సమావేశాలు వారిలో పోరాట పటిమను నింపింది. స్వాతంత్రోద్యమ వీరుల స్ఫూర్తిని నింపుకొని రాబోయే పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో వచ్చిన ప్రముఖుల ఆలోచనలను పంచుకున్నారు. జిల్లాలో ఉన్న మండలాలన్నింటి నుండి వచ్చిన ప్రతినిధులు నూతనోత్సాహంతో తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మాజీ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం, రాష్ట్ర కమిటీ సభ్యురాలు భవ్య, భద్రాచలం మాజీ డివిజన్ కార్యదర్శి సంద్ర భూపేందర్ , జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్,పాల్వంచ మండలంనాయకులు సాయి పాల్గొన్నారు.


# సత్తుపల్లి ఏరియాలోని వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు





**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార, చేనేత జౌళి శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు , సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు మట్టారాగమయి ల సలహా, సూచనలపై సత్తుపల్లి ఏరియాలోని అర్బన్ పార్క్ లో వీధి కుక్కల బారి నుండి దుప్పులను రక్షించుట కొరకు , దుప్పుల సంరక్షణార్థం అర్బన్ పార్క్ చుట్టూ కోటి రూపాయల వ్యయంతో ఫెన్సింగ్ నిర్మాణ కార్యక్రమమునకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజుశంకుస్థాపన చేశారు.అనంతరం జేవిఆర్ ఓసి నందు పది లక్షల వ్యయంతో నిర్మించిన డంపర్ , డోజర్ వాహనాల బ్యాటరీ చార్జింగ్ రూమ్ ను ప్రారంభించారు అలాగే జేవిఆర్ డిస్పెన్సరీ నందు 35 లక్షల వ్యయంతో అధునాతనమైన నూతన డిజిటల్ ఎక్సరే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం లో జే.వి.ఆర్.ఓ.సి కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలని అన్నారు. అలాగే సత్తుపల్లిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆర్థోపెడిక్ (ఎముకల) అనారోగ్య ఎక్సరే కొరకు సత్తుపల్లి నుండి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కు వెళ్ళుటకు ఇబ్బంది అవుతుందని వారి సౌకర్యార్థం ఈ అధునాతనమైన నూతన డిజిటల్ ఎక్సరే మిషన్ ను జేవియర్ డిస్పెన్సరీ నందు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉద్యోగస్తుల సంక్షేమ కార్యక్రమాల నందు సింగరేణి సంస్థ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు సత్తుపల్లి ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సత్తుపల్లి ఏరియా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహాలత, జె.వి.ఆర్.ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ డి శ్రీనివాస్, జేవిఆర్ ఓసి ఫిట్ సెక్రటరీలు నరసింహారావు, రామారావు, జే.వి.ఆర్. ఓసి సీనియర్ పిఓ కే దేవదాస్, సివిల్ సంబంధిత అధికారులు రవికుమార్, నవీన్, రవీందర్ , ఇతర ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిస్పెన్సరీలో సమస్యలు పరిష్కరించాలి : జియంకు రజాక్ వినతిపత్రం



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-** డిస్పెన్సరీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జీయం శాలెం రాజుకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి లోని డిస్పెన్సరి లో ఫార్మసిస్టును, ల్యాబ్ టెక్నీషియన్ అసిస్టెంట్ను, స్కావెంజర్లను నియమించాలన్నారు. అదేవిధంగా స్టాఫ్ నర్స్ లకు స్టాఫ్ రూమ్ ఏర్పాటు, డాక్టర్లకి వాష్ రూమ్లు ఏర్పాటు చేయాలన్నారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ లకు ఎక్స్టెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని జిఎం ను కోరారు. స్పందించిన జిఎం శాలెం రాజు సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలనలో భాగస్వాములౌదాం

## 1నుండి 19 ఏళ్ల పిల్లలకు ఆల్బెండ జోల్ మాత్రలు

## తెలంగాణ సంస్కృతిక సారధి కళాజాత ఆధ్వర్యంలో ప్రదర్శన



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత కళాకారులు తెలిపారు. మండల కేంద్రంలో కళాజాత ఆధ్వర్యంలో కళాకారులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందేశాన్ని ప్రజలకు పాటల ద్వారా వినిపించారు.ఈ 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో ప్రతి ఒక్కరు తమ 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు.ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ,గిరిజన ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని వివరించారు.ఆల్బెండజోల్ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత,బుద్ధిమధ్యం నివారించవచ్చునని,చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందని,పలు రకాల రుగ్మతలు దరి చేరవని తెలిపారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు తమ పరిధిలోని విద్యార్థులందరికీ మాత్రలను అందివ్వాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు,అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలని కళాకారులు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులు టీమ్ లీడర్ బాలు కాంపల్లి,మూసా,నరేందర్,స్నేహ,కౌసర్ పాల్గొన్నారు.

# ఎంపీడీవో సుభాషిని అధ్యక్షతన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం


## జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి





**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) -** మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో సిహెచ్. సుభాషిణి అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశంలో ఫిబ్రవరి 10 2025 న నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమం విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలు విద్యా,వైద్య ఐసిడిఎస్ శాఖల అధికారులు ఉద్యోగులకు సూచించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో సుభాషిణి, పి హెచ్ సి పెనగడప వైద్యాధికారి నేహా అంబ్రీన్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అంగన్వాడి కేంద్రాలలో, అన్ని ప్రభుత్వ %ఆ% ప్రైవేట్ ఎంపీపీ ఎస్, యుపిఎస్ , జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు జూనియర్ కళాశాల లో గల 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అయిన అల్బెండజోల్ మాత్రలు ఈ నెల 10వ తేదీన తప్పకుండా మింగించాలని పేర్కొన్నారు. తద్వారా పిల్లలలో రక్తహీనతను నివారించవచ్చునని, పాఠశాల డ్రాప్అవుట్ రేట్ తగ్గించవచ్చునని తెలిపారు . ఫిబ్రవరి 10వ తేదీన అల్బెండజోల్ మాత్రలు మింగించనట్లైతే మా అప్డే అయిన ఫిబ్రవరి 17న మింగించాలని కోరడం జరిగింది. అన్నిలైన్ డిపార్ట్మెంట్ అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు.ఈ సమావేశం లో చుంచుపల్లి మండల ఎం ఈ ఓ . బాలాజీ , ఐ సి డి ఎస్ సి డి పి ఓ విజయకుమారి , ఆరోగ్య విస్తరణ అధికారి (హెచ్ ఈ ఓ) కె. వెంకటేశ్వర్లు , ఈ సి డి ఎస్ సూపర్వైజర్ చంద్రకళ , హెల్త్ సూపర్వైజర్ చిట్టెమ్మ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# యువతకు పరిశ్రమలు పెట్టుకునేందుకు స్థలాలు కేటాయించండి



**నియోజకవర్గంలో వెయ్యి మంది యువతకు చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకునేందుకు అవకాశం కల్పించండి**

**నిరుద్యోగ యువతకు పరిశ్రమలు ఏర్పాటుపై చోరవ చూపెట్టాలి**

**సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్**

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్ )–** కొత్తగూడెం నియోజకవర్గంలోని వెయ్యి మంది నిరుద్యోగ యువతకు చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకునేందుకు ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం తరపున పరిశ్రమలకు స్థలాలు కేటాయించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సింగరేణి కేటీపీఎస్, నవభారత్, లాంటి పరిశ్రమలు ఉన్నాయి. జిల్లాలో సైతం అనేక పరిశ్రమలు ఉండడంతో జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని కానీ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడో క్రీస్తుపూర్వం పరిశ్రమలు పెట్టుకునేందుకు మాత్రమే స్థలలు కేటాయించారు. 20 ఏళ్లలో నిరుద్యోగ యువతకు పరిశ్రమలు పెట్టుకునేందుకు ఎక్కడా స్థలాలు కేటాయించకపోవడం తో చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వ సహాయంతో పెట్టాలనుకునే వారు సైతం పెట్టుకోలేకపోతున్నారని ఆయనే అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం నిరుద్యోగ యువతకు అప్పుడప్పుడు దరఖాస్తు చేసుకున్న వాళ్లను సైతం నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు నిరుద్యోగ యువత కోసం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, వారికి శిక్షణను ఇప్పించి పరిశ్రమలకు స్థలాలు కేటాయించేలా కృషి చేయాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఐఎన్‌టీయుసి బ్రాంచ్ సెక్రెటరీ బట్టి విక్రమార్కనీ పరామర్శించిన వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ , జే.వి.ఆర్.ఓసి , సత్తుపల్లిలో విధులు నిర్వహిస్తున్న బట్టి విక్రమార్క , హెడ్ ఓవర్ మెన్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ సత్తుపల్లిలోని తన స్వగృహంలో కలిసి పరామర్శించారు .ఐ.ఎన్.టి.యు.సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ద్వారా విషయం తెలుసుకొని ఫోన్లో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి , నాయకులు మురళి , డేవిడ్ రాజు, ఈశ్వర్, రమకాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ కాసాని ఐలయ్య స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తాం

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్**

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ**



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )–**కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంచి కంటి భవనందు అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. సిఐటియు జిల్లా కమిటీ . సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విడివిడిగా పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజె రమేష్, అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచి ప్రజా సమస్యల పట్ల నికరంగా పోరాటం చేసిన అమలు జీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అని వారు అన్నారు ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించే నేత కామ్రేడ్ కాసాని అని కొత్తగూడెం నియోజకవర్గంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాసాని నిర్వహించిన ప్రజా పోరాటాలు ఆయన చేసిన త్యాగాలు చరిత్రలో నిలిచిపోతాయని అని వారన్నారు. ఎర్రజెండా నడిచిన బాటలో చివరి వరకు కొనసాగి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించిన కామ్రేడ్ కాసాని తాను మరణించినా కూడా తన దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించి తను చనిపోయిన కూడా తన దేహం ప్రజల ప్రయోజనం కోసమే ఉపయోగపడాలని కోరిన మహోన్నతమా వ్యక్తిత్వం కామ్రేడ్ కాసాని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి జిల్లా నాయకులు పద్మ నబి సత్య భూక్య రమేష్, విజయగిరి శ్రీనివాస్, రాజారావు, వై, వేంకటేశ్వర రావు ,కృష్ణ దుర్గమ్మ పాల్గొన్నారు .

# మారుపేరు, విజిలెన్స్ బాధితుల సమస్యను పరిష్కరించండి

**ఏఐటీయుసి కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్**

**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** సింగరేణి లో మారుపేర్లు, విజిలెన్స్ బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం గోలేటి నుంచి కొత్తగూడెం వరకు కొనసాగుతున్న పాదయాత్ర కు గుర్తింపు సంఘం ఏఐటీయుసి మద్దతు తెలుపుతుందని, వారి సమస్య పరిష్కారం త్వరలో జరిగే సి అండ్ ఎండి లెవెల్ మీటింగ్ లో ఏఐటియుసి డిమాండ్ చేస్తోందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు జరిగిన సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ బాధితులు తమ ఉద్యోగాలను వన్ టైం సెటిల్మెంట్ కింద పరిష్కరించాలని కోరుతూ గోలేటి నుంచి కొత్తగూడెం వరకు జరిగిన పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగిన ధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ బాధితులు గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం సమస్య పరిష్కారం కోసం చొరవ చూపకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఉద్యోగాలు రాక, డబ్బులు రాక, పెన్షన్లు రాక, బాధితుల కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో భూపాలపల్లి లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంతు రెడ్డి ఇట్టి సమస్యను అధికారం లోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇంత వరకు వారి సమస్యను పరిష్కరించడం లో వైఫల్యం చెందారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు డి.శేషయ్య, వీరాస్వామి, %ాం% రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పనిచేస్తున్న బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ కార్మికులకు శుభవార్త

**డిజిగ్నేషన్ మార్పు చేస్తూ జనరల్ అసిస్టెంట్‌గా త్వరలోనే ఉత్తర్వులు**

**వెల్లడించిన యాదగిరి సత్తయ్య అధ్యక్షులులి**



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమలో బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ అనే డిజిగ్నేషన్ సింగరేణి పరిశ్రమ చరిత్రలో ఏళ్ల తరబడి సామాజిక అసమానతలకు గురవుతున్నారు . సమాజంలో యాజమాన్య ప్రతినిధులు ఏ జనరల్ మజ్దూర్ ఇటు రావయ్యా, ఆ మజ్దూర్ వాన్ని మంచినీళ్లు తెమ్మనవయ్యా అంటూ సింగరేణి కార్మికులను యాజమాన్య ప్రతినిధులు సంవత్సరాల తరబడి సమాజంలో ఇబ్బంది పెడుతూ కార్మిక బస్తీలలో కూడా తోటి కార్మికులతో అనేక అవస్థలు పడుతూ పిల్లలు చదువుకునే కార్పొరేట్ కాలేజీలలో సోషల్ స్టేటస్ పేరుతోటి తోటి కార్మికుని పిల్లలను అవమానపరుస్తూ వచ్చారు . అసమానతను సింగరేణి పర్యటనలో గుర్తించిన కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యుల ఆదేశాల మేరకు గురువారం జైసల్మార్ రాజస్థాన్ లో జరిగిన 2వ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారి, సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య సుదీర్ఘంగా కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యంతో చర్చించారు . బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ వెంటనే రద్దు చేస్తూ పరిశ్రమలలో గౌరవప్రదమైన తోటి కార్మికులతో ఉండే విధంగా "జనరల్ అసిస్టెంట్ గా"మారుస్తూ ఒప్పందం జరిగిన అమలుపై జాప్యం చేస్తున్న కోల్ ఇండియా యాజమాన్య ప్రతినిధులతో మాట్లాడి అమలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కొత్త కాపు లక్ష్మారెడ్డి కోరడం వెంటనే స్పందించిన కోల్ ఇండియా యాజమాన్యం ప్రతినిధులు అమలు చేయుటకు ఆదేశాలు త్వరలోనే జారీ చేస్తామని తెలిపారు . సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ కార్మికులు సంస్థ పుట్టిన నుండి ఇప్పటివరకు స్పందించని కార్మిక సంఘాల వైఖరిని గమనించాలని విజ్ఞప్తి చేశారు .

# హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన అగ్రి షోలో పాల్గొన్న మంత్రి తుమ్మల









**సూర్యా ప్రతినిధి ఖమ్మం**

అన్ని జిల్లా కేంద్రాలలో సీజన్ ఆరంభములో అగ్రి షోల నిర్వహణకు మంత్రి తుమ్మల ఆదేశించారు.వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ విభాగాలను కలిపి రైతులకు సేవలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.బయో మిషన్లోలో గిరిజన రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా పనిచేయాలని అధికారులకు ఆదేశాలు రైతాంగాన్ని, వ్యవసాయ పరిశ్రమను, నూతన సాంకేతికతలను ఒకే వేదికపైకి తెచ్చేవిధంగా ఏర్పాటు చేసిన కిసాన్ అగ్రి షో కార్యక్రమ నిర్వహకులను మంత్రి తుమ్మల అభినందించారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర రైతుల అభివృద్ధి కోసం అనేక రకాల సబ్సిడీలను, అనేక విధానాలను, మరెన్నో అవకాశాలను అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తెలియజేశారు. ముఖ్యంగా వ్యవసాయ యాంత్రీకరణ, సన్నధాన్యానికి బోనస్, రుణమాఫీ, రైతు భరోసా, నిరంతర శిక్షణ కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తు, దాదాపు 40,000 కోట్ల నిధులను రైతులకు నేరుగా చెల్లించామని వెల్లడించారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు, ఆదాయాన్ని పెంపొందించేందుకు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలు మరియు వినూత్న ఆవిష్కరణలు ఎంతో అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అదేవిధంగా తమ ప్రభుత్వం కూడా వ్యవసాయరంగంలో నూతన సాంకేతికతను పరిచయం చేయాలనే ఆలోచనతో పనిచేస్తుందని, దానికనుగుణంగానే సబ్సిడీ లపై నూతన యంత్రాలను అందిస్తున్నామని తెలియజేశారు. అలాగే వ్యవసాయరంగంలో డ్రోన్ల, రోబోల ఉపయోగాలను పెంచడానికి కృషి చేస్తునామని, అందుకోసం ఇలాంటి కిసాన్ అగ్రి షో కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. రైతులందరూ ఈ కార్యక్రమం ద్వారా కొత్త విషయాలు తెలుసుకొని, వాటిని ఆచరించి అద్భుత ఫలితాలన్నారు. కిసాన్ అగ్రి షోలు కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా, ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కూడా నిర్వహించే విధంగా చూడాలన్నారు. అలా చేయడం ద్వారా చాలా మంది రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని, అందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 3 రోజుల పాటు నిర్వహించిన అగ్రి ఎగ్జిబిషన్ ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. జిల్లా కేంద్రాలలో నిర్వహించేవాటికి రాష్ట్ర ప్రభుత్వము తరపున సంపూర్ణ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలియజేశారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ విభాగాలను కలిపి రైతులకు సేవలు త్వరితగతిన అందేలా చర్యలను తీసుకోవాలన్నారుఈ కార్యక్రమ ంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి కిసాన్ అగ్రి షో నిర్వాహకులు, అధికారులు, జిల్లాల నుండి వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

# త్యాగమూర్తి మాత రమాబాయి మహిళలకు ఆదర్శమూర్తి

## -మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రమాబాయి అంబేద్కర్ మహిళలకు ఆదర్శమూర్తి అని మహిళ ప్రాంగణపు అధికారి వేల్పుల విజేత కొనియాడారు. శుక్రవారం వీరనారీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయ ఆవరణలో మాత రమాబాయి జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వీరనారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మాత రమాబాయి జయంతిని పురస్కరించుకొని , ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి , నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రమాబాయి సేవలను కొనియాడారు. మాత రమాబాయి తో పాటు ఇతర వీర నారి మణుల చిత్రపటాలకు కూడా పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విజేత మాట్లాడుతూ తన భర్త డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా మారే ప్రక్రియలో నిరంతరం ప్రోత్సాహం అందించిన రమాబాయి ధన్యజీవురాలని పేర్కొన్నారు. తన జీవితంలో అత్యధిక సంతానాన్ని కోల్పోయిన , నిరంతరం పేదరికం అనుభవిస్తూ కూడా తన భర్త అంబేద్కర్ ఉన్నతికి అనుక్షణం పాటుపడిన రమాబాయి జీవితం నుండి మనం ఎంతో పూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ పొల్లూరు నాగయ్య , తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , లీగల్ అడ్వైజర్ షేక్. నజీమా , జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి , కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి కృష్ణవేణి నాయకులు విజయ ,ఝాన్సీ ,నాగమణి ,నాగేంద్ర, సంధ్య ,సుభద్ర ,భవాని, కవిత , సుశీల, లక్ష్మి ,లలిత ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు రవీంద్ర నాయక్ ,అఖిల్, రామ్మూర్తి, నాగేశ్వరావు ,సంజీవరావు, జగదీష్ , గాయకుడు ఫక్రుద్దీన్ , రావుల వెంకట్ , ప్రకాష్ , వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత కట్టడికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటి...?

## -పిల్లలు, గర్భిణుల గణాంకాలు తెలపగలరు

## -లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మహిళలు, పిల్లలకు సంబంధించి రక్తహీనత కేసులు దేశంలో పెరుగుతున్నాయని, దీని నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోంది..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో శుక్రవారం ప్రశ్నించారు. దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. గర్భిణులకు సంబంధించి 2019- 21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో రక్తహీనత ప్రభావం 53.2 శాతంగా ఉన్నట్లు తెలిపారు. పిల్లల్లో..ఆరు నెలల నుంచి ఐదేళ్ల లోపు వారిలో రక్తహీనత ప్రాబల్యం 67.1 శాతంగా, మహిళల్లో (15-49 ఏళ్ళు) 57 శాతంగా ఉన్నట్లు చెప్పారు. 2024 డిసెంబర్ వరకు ఉన్న గణాంకాలు ప్రకారం.. 6-59 నెలల పిల్లల్లో 45.3% మందికి ఐఎఫ్ఏ సిరప్, గర్భిణుల్లో 95 శాతం మందికి ఐఎఫ్ఏ రెడ్ టాబ్లెట్లు అందించినట్లు తెలిపారు. రక్తహీనత వ్యాప్తిని తగ్గించేందుకు.. అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహిస్తోందని అన్నారు. పిల్లల కోసం ఐరన్, ఫోలిక్ యాసిడ్, మహిళలు, గర్భిణుల కోసం ప్రత్యేక మందులు అందజేస్తున్నామని, ఒక ప్రణాళిక ప్రకారం.. వైద్య పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ పెరుగుదలకు బలవర్ధక, పోషకాహారాలను సూచిస్తున్నట్లు చెప్పారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా.. పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయిస్తున్నామని కేంద్ర మంత్రి వివరించారు.

# మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడవల్లి ఆధ్వర్యంలో

## -ఎస్సీ వర్గీకరణపై సహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం

## -రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండల యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎడవల్లి నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలో కుల గణన,ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయానికి అభినందిస్తూ వారి చిత్రపటాలకి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 50 రోజుల్లోనే ఎస్ వర్గీకరణ చేయడం అభినందనీయమన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42% సీట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని చెప్పారు.30 సంవత్సరాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ చేసి 59 కులాల ఆకాంక్ష తీర్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్,ప్రధాన కార్యదర్శి లంజపల్లి వీరబాబు, గుండు మహేష్, సోమనబోయిన సాయి, నవీన్,సంతోష్,గంధం నాగరాజు రాయబారపు రవీందర్,కుక్కల నాగరాజు,నవీన్,కుక్కల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 7 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా కేంద్రంలో గౌడ సంఘం జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమర గాని వెంకన్నగౌడ్ స్వగృహంలో వివిధ మండలాల గౌడ సంఘం పెద్దలు, యువకులు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఖమ్మం జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గౌడుల అభ్యున్నతికి కృషి చేయాలని అందరికీ సభ్యత్వాలు అందజేయాలని అర్హులందరికీ పెన్షన్లు అందజేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొనాలని ఆయన కోరారు ఈ సందర్భంగా అమరగాని వెంకన్న మాట్లాడుతూ గౌడ కులస్తులు అందరూ ఐక్యమత్యంతో ఉంటే ఎన్ని విజయాలైనా సాధించొచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి తలుపునూరి దానయ్య గౌడ్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకట్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పంది శ్రీనివాస్ గౌడ్, తాళ్ల శ్రీనివాసరావు గౌడ్, జిల్లా కార్యదర్శి, చింతకాని మండల అధ్యక్షులు బండి ఉపేందర్ గౌడ్, యూత్ అధ్యక్షులు పరసగాని




గోపి గౌడ్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు గుణగంటి రామారావు గౌడ్, కారేపల్లి మండల అధ్యక్షులు పొలగాని శ్రీనివాస్ గౌడ్, గోపా వైస్ ప్రెసిడెంట్ తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు మొక్క రవీందర్ గౌడ్, గడ్డమీద రామారావు గౌడ్, గడ్డం ఉపేందర్ గౌడ్, మరియు ఖమ్మం జిల్లా గౌడ సంఘం నాయకులు పొట్లపల్లి రాజా గౌడ్, ఐల కిరణ్, పోతగాని కృష్ణారావు గౌడ్, ఖమ్మం సిటీ అధ్యక్షులు కందాల వీరేందర్ గౌడ్ తదితర గౌడ సంఘ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# మోడీ గెలిచింది దేశాన్ని పాలించడం కోసం కాదు

**-కార్పొరేట్ల అభివృద్ధికి పాటు పడేందు కోసం.**
**-కేంద్ర బడ్జెట్ కార్మిక కర్షక సామాన్య ప్రజలకు తీవ్ర అన్యాయం.**
**-విద్య వైద్య రంగాలకు నిధులు కుదింపు,కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా -చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలి-**
**-మదిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు.**

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**





మూడు పర్యాయాలు కేంద్రంలో మోడీ గెలిచింది దేశాన్ని పరిపాలించడం కోసం కాదని ఆయనకు వంత పాడే కార్పోరేట్ల అభివృద్ధికి పాటుపడేందు కోసమేనని మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మోడీ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. మండల కేంద్రంలో గల ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనము నందు జరిగిన మండల కమిటీ సమావేశానికి నల్లమోతుల హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోపాలరావు మాట్లాడుతూ భారతదేశం పేదరికం నిరుద్యోగం విద్య వైద్యం ఆహార భద్రత అన్ని రంగాలలో వెనకబడి పోయిందని సామాన్యులపై భారాలు మోపుతూ సంక్షేమ పథకాల అమలకు కోతలు పెడుతుందని ప్రజల జీవన స్థితిగతులు పడిపోయాయని విమర్శించారు.ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వచ్చేది ప్రజల నుండేనని భారం వేసేది మాత్రం ప్రజల పైన అని అన్నారు. కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలను రద్దు చేసి దేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకరంగా మోడీ సర్కార్ మార్చిందని విమర్శించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పేదలను దోచి పెద్దలకు పెద్ద పీట వేసే విధంగా ఉందని అన్నారు. బీహార్ ఢిల్లీ ఎన్నికల నుండి లబ్ధి పొందేందుకే బడ్జెట్ రూపకల్పన చేశారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన భూములు బ్యాంకులు నదులు గనులు సముద్ర జలాలతో పాటు సమస్థ ప్రకృతి వనరులను కార్పో రేటు శక్తులకు కట్టబెడుతుందని విమర్శించారు. ఈ బడ్జెట్ వలన కార్మికులు కర్షకులు సామాన్యులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ వాటికి అనుగుణంగా పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం వాహనదారుల నుండి 16 లక్షల కోట్ల రూపాయల అదనపు ఆదాయాన్ని పొందిందని విమర్శించారు. మహా కుంభమేళాలో ఎంతమంది ప్రజలు చనిపోయారో తెలియటం లేదని అన్నారు. బీసీ కులగనలపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రతులను కాల్చివేసి వ్యతిరేకించారని అన్నారు. కేటీఆర్ కులగనలపై ఈరోజు మాట్లాడుతున్నారు టిఆర్ఎస్ అధికారంలో సమగ్ర సర్వే నిర్వహించి ఆ సర్వేను ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై గ్రామ సభలలో లబ్ధిదారుల ఎంపిక పై రసాభాస జరిగాయని అన్నారు. రైతులకు ఒక ఎకరానికి రైతు భరోసా ఇచ్చి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని అన్నారు. శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఐక్య పోరాటాలతోనే సాధించగలుగుతామని అన్నారు కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10వ తారీఖు నాడు జరగనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, మండల కమిటీ సభ్యులు గొల్లపూడి కోటేశ్వరరావు, గామాసు జోగయ్య, ఆంగోతు వెంకటేశ్వర్లు, రామిశెట్టి సురేష్, షేక్ నాగుల్ మీరా, సగుర్తి సంజీవరావు, తోట సాంబశివరావు, నాగులవంచ వెంకట్రామయ్య, దూదిగం బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా శ్రీ నగర్ కాలనీ లో పోలూరి నాగేశ్వరరావు నూతన గృహప్రవేశానికి హాజరై అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని బురహాన్ పురం, ఖమ్మం లేక్ వ్యూ క్లబ్ , శ్రీ లక్ష్మీ గార్డెన్స్ తో పాటు ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా లోని చల్లపల్లి గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.







# తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ

**-మిషన్ భగీరథ డీఈఈ ఓం ప్రకాష్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాబోయే వేసవి లో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు రక్షిత మంచినీటి విభాగం ప్రత్యేక కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు మిషన భగీరథ డీఈఈ ఓం ప్రకాష్ పేర్కొన్నారు. మండలం లోని నాచేపల్లి తో పాటు వివిధ గ్రామాలలో శుక్రవారం తాగునీటి సరఫరా ను పరిశీలించారు. గ్రామాలలో చేతి పంపులు ఎన్ని ఉన్నాయి... ఎన్ని పని చేస్తున్నాయి. .. త్రీఫేజ్ మోటార్లు నడుస్తున్నాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.బోరు బావుల నుంచి సమృద్ధిగా వస్తుందా లేదా అని తెలుసుకున్నారు.మిషన్ భగీరథ నీరు చేరని చోట అవసరమైన ప్రత్యామ్నయాల పై గురించి ఆరా తీస్తున్నారు.నీటి లభ్యత,పైపులైన్ల లీకేజీ మరమ్మతుల తదితర వివరాలు పంచాయతీ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...వేసవి లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ లక్ష్మీ భవాని, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షుడుగా శ్రీనివాసరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు గా బైరవునిపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటిని జిల్లా అధ్యక్షుడు చిలకల వెంకటనర్సయ్య యాదవ్ శుక్రవారం ప్రకటించారు.ప్రధాన కార్యదర్శి గా నేలకొండపల్లి కి చెందిన మన్నె కృష్ణారావు యాదవ్ ను ఎన్నుకున్నారు.వీరికి నియామకపు పత్రాలను అందించారు.అనంతరం నూతన కమిటి ని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ...మండలం లో సంఘం ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.తనపై నమ్మకం తో అధ్యక్షుడు గా ఎన్నుకున్న ప్రతీ ఒక్కరికీ, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్, యూత్ అధ్యక్షుడు చిత్తూరి సింహాద్రి యాదవ్ పాల్గొన్నారు.

